## క్రీడాకారులను ప్రోత్సహించాలి

- ఎమ్మెల్యే విజయరమణారావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, డిసెంబర్ 21: ప్రతిభ గల క్రీడాకారులకు తగిన ప్రాధాన్యతనిస్తూ, వారిని ప్రోత్సహించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పేర్కొన్నారు. సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మూడు రోజులుగా సాగుతున్న సీఎం కప్ పోటీలు శనివారంతో ముగిశాయి, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి, ప్రపంచ స్థాయిలో రాణించేలా ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. అనంతరం ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన జట్లకు సర్టిఫికెట్లతోపాటు, మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, డీపీఎస్‌వో సురేశ్, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, నాయకులు ముస్త్యాల రవీందర్, సాయిరి మహేందర్, సిలివేరి మహేందర్, చిలుక సతీశ్, కుమార్‌కిశోర్, వేగోళం అబ్బయ్యగౌడ్, ఎర్రోజు శ్రీనివాస్, వెల్పుల సరేందర్, కడారి రవి, దాసరి రమేశ్, వినయ్, గెల్లు మధుకర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలు ఇప్పించండి

గోదావరిఖని, డిసెంబర్21: రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన రూ. 33 వేల కోట్ల బకాయిలను ఇప్పించాలని సింగరేణి ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీకి గుర్తింపు సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం డిమాండ్ చేశారు. శనివారం జీడీకే 11 ఇంక్లైన్‌లో జరిగిన యూనియన్ గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. ఐఎన్టీయూసీ నాయకులు గుర్తింపు సంఘం ఏఐటీయూసీపై విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ ఆర్జీ–1 బ్రాంచ్ సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సిద్ధమల్ల రాజు, నాయిని శంకర్, గొడిసెల నరేశ్, మనాల శ్రీనివాస్, చెప్యాల భాస్కర్, గడ్డం బాలు, టీ శ్రీనివాస్, కళ్యాణ్, మందల కిరణ్, సాయికృష్ణ రెడ్డి, రమేశ రియాజ్, మండల సత్యనారాయణ, ఆకుల సురేశ్, దుర్గం తిరుపతి, అభిలాష్, తదితరులు ఉన్నారు.

## రెస్క్యూ పోటీల్లో సింగరేణికి ద్వితీయ బహుమతి

గోదావరిఖని, డిసెంబర్ 21: ఆల్ ఇండియా రెస్క్యూ పోటీల్లో సింగరేణి రెస్క్యూ టీమ్‌కు ద్వితీయ బహుమతి లభించింది. శుక్రవారం రాత్రి జార్ఖండ్‌లోని కోల్ ఇండియా హెడ్‌క్వార్టర్ దన్బాద్‌లో జరిగిన పోటీల్లో సింగరేణి టీమ్‌కు మైన్స్ ఆఫ్ సేఫ్టీ జనరల్ డైరెక్టర్ ఉజ్వల్ ధా ద్వితీయ బహుమతిని అందజేశారు. ఇక్కడ రెస్క్యూ టీమ్ సభ్యులు చల్లా రవీందర్‌రెడ్డి, దొంత వెంకటేశ్వర్లు, ఎలిగేటి ఆనందం, నీలం రవి, మహ్మద్ రఫీ, భూతల లింగారావు, కాంతల మల్లారెడ్డి, పెరాల శ్రీనివాస్, ఆకుల కృష్ణమూర్తి, కన్నం సాంబయ్య, తిరుమలరావు, జిల్లాల సమ్మిరెడ్డి, ఐత శ్రీనివాస్, బత్తుల రమేశ్, మడికంటి శ్రీనివాస్, మహ్మద్ ఖాసీం, కట్కూరి రవీందర్‌రెడ్డి ఉన్నారు.

## సిమ్స్‌కు శరీర దానం

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 21: యైటింక్లైన్ కాలనీకి చెందిన మాజీ సింగరేణి కార్మికుడు దాసారపు మోహన్(59) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. భర్తను కోల్పోయిన విషాదంలో భార్య (సింగరేణి డిస్పెన్సరి స్టాఫ్ నర్సు) ఏవీ రమణ, కూతురు, అల్లుడు డాక్టర్ వినీషా అవినాశ్, కూతురు అశ్విని నిర్ణయంతో సదాశయ ఫౌండేషన్, కమాన్‌పూర్ లయన్స్‌క్లబ్‌లో ఆధ్వర్యంలో మోహన్ నేత్రాలను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు తరలించారు. వైద్య విద్య పరిశోధనకు సిమ్స్ మెడికల్ కళాశాల అనాటమీ విభాగానికి మృతదేహాన్ని అప్పగించి ఆదర్శంగా నిలిచారు. ఇక్కడ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టీ శ్రావణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణ రెడ్డి, కళాశాల అనాటమీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కల్పన, టెక్నీషియన్లు లక్ష్మణ్ కుమార్, సిద్ధార్థ, తిరుపతి, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు మేరుగు భిష్మాచారి, కేఎస్ వాసు, యోగేశ్, వెళ్లి కవిత, అనంతరాములు, చంద్రశేఖర్, శంకర్, రామగుండం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఉన్నారు.

## 2ఏ ఇంక్లైన్‌లో గేట్‌మీటింగ్

గోదావరిఖని, డిసెంబర్ 21: జీడీకె 2ఏ ఇంక్లైన్‌లో శనివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) గేట్‌మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు చర్చించాలన్నారు. ఇక్కడ యూనియన్ ఆర్జీ–1 బ్రాంచి కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు ఆరెల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, నేతలు తోట నరహరి రావు, రాములు, సమ్మయ్య, వంగల శివ రాంరెడ్డి, దుర్గాప్రసాద్, సుభాశ్, లక్ష్మణ్, శివరామకృష్ణ, తిరుపతిరెడ్డి ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆపోలో రీచ్ సమీపంలోని ఒక ప్రైవేట్ గర్ల్స్ అండ్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో ఉండి పనిచేయుటకు మహిళా వర్కర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సెల్: 85000 86969, 84640 52969.
NTK-000

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

# ఘనంగా గణిత దినోత్సవం

- గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి
- పలు పాఠశాలల్లో ఆకట్టుకున్న ఎగ్జిబిట్లు
- విజేతలకు బహుమతులు ప్రదానం

ఓదెల: రంగోళి పోటీల్లో పాల్గొన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 21: గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని శనివారం జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాచరచన, గణిత టాలెంట్ టెస్ట్, గణిత రంగోళి, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ క్రమంలో పెద్దపల్లి గాయత్రీ విద్యానికేతన్‌లో మ్యాథ్స్ ఎక్స్‌పోను విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ ప్రారంభించి ఎగ్జిబిట్స్‌ను తిలకించారు. అనంతరం విద్యార్థులు రామానుజన్ సంఖ్య 1729 ఆకృతిలో కూర్చుని ఆకట్టుకున్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు రజీయుద్దీన్, రాజ్‌కుమార్, నవ్య, సుష్మలత, విద్యార్థులు ఉన్నారు. అలాగే పెద్దపల్లి పల్లవి మోడల్ స్కూల్‌లో విద్యార్థులు పలు రకాల గణితశాస్త్ర ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శన చేశారు. ఇక్కడ కరస్పాండెంట్ శోభారాణి, తదితరులు ఉన్నారు.

మంథని, డిసెంబర్ 21: స్థానిక జిల్లా పరిషత బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలతో పాటు పట్టణంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గులు, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఆవరణలో ఏడో తరగతి విద్యార్థినులు మహతి, హర్షిత, చైత్ర భాస్కరాచారి చిత్రాన్ని వేయగా, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. విజేతలకు హెచ్ఎంలు సుమలత, శ్రీనివాస్, ఉపాధ్యాయులు గీట్ల భరతరెడ్డి, పరంజ్యోతి, విజయ్‌కుమార్‌లు బహుమతులు ప్రదానం చేశారు.

సుల్తానాబాద్‌రూరల్, డిసెంబర్21: గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాచరచన, గణిత టాలెంట్ టెస్ట్, గణిత రంగోళి, క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ గోల్ధిబల్బీర్ కౌర్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలకు గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు సిద్దార్థ (పదో తరగతి), చిరంజీవాచారి (ఇంటర్ ఫస్టియర్) ఎంపికగా, వారిని ప్రిన్సిపాల్ అభినందించారు.

ధర్మారం, డిసెంబర్ 21: మోడల్ పాఠశాలలో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఈరవేణి రాజకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పలురకాల గణితం ప్రయోగాలను తయారుచేసి ప్రదర్శించారు. తర్వాత విద్యార్థులకు రంగోళి, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ప్రిన్సిపాల్ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఇక్కడ గణిత ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, రాజేందర్, మమత, టీచర్లు ఉన్నారు.

ఓదెల, డిసెంబర్ 21: పొత్కపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులు గణిత మోడల్స్‌ను ప్రదర్శించారు. గణిత రంగోళి , క్విజ్, నృత్యాలు ప్రదర్శించారు. ఇక్కడ ఎంఈవో రమేశ్, ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్, గణిత ఉపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యాయులు భద్రయ్య, శ్రీనివాస్, రఘుపతి, అమృత కిషోర్, రవి, రవీందర్, పద్మావతి ఉన్నారు.

కమాన్‌పూర్, డిసెంబర్ 21: పలు పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తల్లిదండ్రులతో సమావేశాలు, ఫుడ్ ఫెస్టివల్ చేపట్టారు. కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌కుమార్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతర్గాం, డిసెంబర్ 21: లింగాపూర్ మోడల్ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని జరుపుకొన్నారు. విద్యార్థులకు రంగోళి, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇక్కడ కరస్పాండెంట్ సదానందం ఉన్నారు.

మంథని: భాస్కరాచారి చిత్రాన్ని ముగ్గుతో వేసిన విద్యార్థినులు

పెద్దపల్లి కమాన్: పల్లవి మోడల్ స్కూల్‌లో ..

## 24న ఉచిత కంటి పరీక్షలు

రామగిరి, డిసెంబర్ 21: లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ, రేకుర్తి కంటి దవాఖాన సంయుక్త బేగంపేట గ్రామ పంచాయతీ భవనం వద్ద ఈ నెల 24న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు మూలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్ గంట వెంకటరమణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంటి సమస్యతో బాధపడేవారు శిబిరంలో పరీక్షలు చేసుకుంటే.. వారికి క్లబ్ తరపున కరీంనగర్‌కు తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం నంబర్‌ను (9000135869) సంప్రదించాలన్నారు. ఇక్కడ గుండ శ్రీనివాస్, మేకల మారుతి, తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులు హేయమైన చర్య

పెద్దపల్లి టౌన్, డిసెంబర్21: చలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న మున్సిపల్ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మండిపడ్డారు. శుక్రవారం అర్ధరాత్రి, శనివారం ఉయదం మున్సిపల్ కార్మికును అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఖండించారు. హామీలో భాగంగా నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలన్నారు.

మంథని, డిసెంబర్ 21: చలో హైదరాబాద్‌కు వెళ్లకుండా మున్సిపల్ కార్మికులకు శనివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న పారిశుధ్య కార్మికులను సీఐటీయూ నాయకుడు గణేశ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. సమస్యల సాధన కోసం పోరాడుతున్న పారిశుధ్య కార్మికులను ముందస్తుగా అరెస్టుగా చేయడం అన్యాయమన్నారు.

మంథని: పోలీస్ స్టేషన్‌లో ఉన్న పారిశుధ్య కార్మికులు

కోల్‌సిటీ: నిర్వాహకుడు రాజయ్యను అభినందిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి సచిన్‌రెడ్డి

## బాలల సంరక్షణ కేంద్రం సందర్శన

కోల్‌సిటీ, డిసెంబర్ 21: గోదావరిఖని గాంధీనగర్‌లో గల ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ కేంద్రాన్ని గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి సచిన్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఆశ్రమంలో పిల్లల సంరక్షణ, చదువు, ఆహారం, తదితర వసతులను స్వయంగా పరిశీలించి, నిర్వాహకుడు రాజయ్యను మెచ్చుకున్నారు. దివ్యాంగుడైన రాజయ్య అనాథ పిల్లలను చేరదీసి.. వారికి విద్యా బుద్ధులు చెప్పించడమే గాకుండా కరాటే, కబడ్డీ క్రీడలలో ప్రయోజకులుగా తీర్చిదిద్దడం గొప్ప విషయమన్నారు. ఆశ్రమానికి స్థలం కేటాయించాలని వారు విన్నవించగా, సహకారం అందిస్తానని ఆయన భరోసాఇచ్చారు.

జ్యోతినగర్, డిసెంబర్ 21: గోదావరిఖని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకటసచిన్‌రెడ్డి శనివారం రామగుండంలోని తబితా ఆశ్రమం, ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతిని పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## వేముల అశోక్‌కు సంఘీభావం

కోల్‌సిటీ, డిసెంబర్ 21: గోదావరిఖని లక్ష్మీనగర్‌లో ఓల్డ్ అశోక్ థియేటర్‌తోపాటు ఏయిర్ ఇండియా కూలర్ దుకాణాన్ని కూల్చివేసిన ఘటనలో బాధితుడు వేముల అశోక్‌కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా షార్ట్ ఫిలీం కళాకారులు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. శనివారం గోదావరిఖనికి చేరుకున్న యూట్యూబర్స్ వేముల అశోక్‌ను కలిసి జరిగిన ఘటనపై వివరాలు తెలుసుకొని తమ సంఘీభావం తెలిపారు. కూల్చివేతలకు బాధ్యులైన అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఈ నష్టాన్ని పూడ్చాలని కోరారు. ఇక్కడ కళాకారులు సీతా మహాలక్ష్మి, నడిమెట్ల గణేశ్, అయిలు రమేశ్, వినీత, వాయుకుమార్, భాస్కర్, కొమ్మ కుమార్, మేకల శ్రీకాంత్, శ్రీనివాస్, రామచంద్రన్, కన్నం రమేశ్, ప్రసాద్, సంపత్, బండి రాజేశ్, వేణు, సదన్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## వైద్య విద్యార్థికి' చేయూత

కోల్‌సిటీ, డిసెంబర్ 21: గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన వైద్య విద్యార్థి మేకల డార్విన్ చదువుకు వీహెచ్ ఆర్ ఫౌండేషన్ శనివారం రూ.36వేలు అందించింది. రెండేళ్లుగా విద్యార్థికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎన్నారై వ్యాల్ల హరీశ్‌రెడ్డి ఏటా రూ.36వేల అందిస్తూ వస్తున్నారు. శనివారం అమెరికా నుంచి హరీశ్‌రెడ్డి రూ.36వేలు పంపించగా, బీఆర్ఎస్ నాయకుడు రామిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ

గోదావరిఖని, డిసెంబర్ 21: సింగరేణి ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని శనివారం ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ ఆవిష్కరించారు. సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ రేణికుంట్ల ప్రవీణ్, ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు యాట ఓదెలు, ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ అరెపల్లి రామచందర్, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ బడికల కృష్ణ, జనగామ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కమాన్‌పూర్, డిసెంబర్ 21: మండల కేంద్రంలోని అంగడి బజారు కేంద్రంలో శనివారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి, అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇక్కడ డాక్టర్లు, సీఈవో ఆర్ఎస్‌పీ రెడ్డి, గజవెల్లి గణేశ్, సిబ్బంది, బీజేపీ నేత జంగంపల్లి అజయ్, ఛత్రపతి శివాజీ యువ సేన అధ్యక్షుడు జంగపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 21: సింగరేణి వకీల్‌పల్లి గని ప్రభావిత న్యూమారేడుపాకలో శనివారం ఆర్జీ–2 సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఎస్‌వోటూ జీఎం రాముడు ముఖ్యతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఇక్కడ కార్పొరేటర్ అమృతమ్మ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, డీజీఎం అనిల్‌కుమార్, డిస్పెన్సరీ సూపరింటెండెంట్ మహిపాల్, పర్యావరణ అధికారి వేణు, సాహితీ, రాజయ్య ఉన్నారు.

## ఓదెలలో పట్టపగలే చోరీ

ఓదెల, డిసెంబర్ 21: మండల కేంద్రానికి చెందిన రాజయ్య కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. పట్టపగలు దుండగులు ప్రహరీ దూకి ఇంటికి వేసిన తాళాన్ని పగలగొట్టి, బీరువాలోని బంగారం, రూ.20వేల నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వాపోయాడు. కాగా, ఘటనాస్థలాన్ని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి పరిశీలించారు.

## ధ్యానం జీవితంలో భాగం చేసుకోవాలి: సీపీ

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 21: ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం నిర్వహించగా, సీపీ హాజరై మాట్లాడారు. నిత్య ధ్యాన్యంతో అన్ని రకాల ఒత్తిడి, బాధలు తొలగిపోతాయన్నారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐలు శ్రీనివాస్, సంపత్, మల్లేశం, సూపరింటెండెంట్ ఇంద్రసేనరెడ్డి, ఆర్ ఎస్ఐ అనిల్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ వలంటీర్లు రామ్మోహన్, ఓం ప్రకాశ్ ఉన్నారు.

**ఏసీపీ కార్యాలయం తనిఖీ**

వార్షిక తనిఖీలో భాగంగా శనివారం గోదావరిఖని ఏసీపీ కార్యాలయాన్ని రామగుండం సీపీ శ్రీనివాస్ తనిఖీ చేశారు. శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నేరాల కట్టడికి అధికారులు సమష్టిగా శ్రమించాలని సూచించారు. ఇక్కడ పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రసాద్‌రావు, రాజు, తదితరులు ఉన్నారు.

## డీఏవో రవీందర్‌కు సన్మానం

మంథని, డిసెంబర్ 21: మంథని ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా విధులు నిర్వహించి ఇటీవల అంతర్గాం తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లిన తూము రవీందర్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఆర్డీవో సురేశ్‌తోపాటు నాలుగు మండలాల తహసీల్దార్లు, సిబ్బంది శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా వారు డీఏవో రవీందర్ సేవలను కొనియాడారు.

## మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలి

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 21: విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవర్చుకోవాలని ఏఎంవో (అకాడమిక్ మానిటరింగ్ అధికారి–విద్యాశాఖ) పీఎం షేక్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని అమర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. సుమారు 100మందికి పైగా విద్యార్థులు రుచికరమైన వంటకాలను ఇంటి వద్ద తయారు చేసుకువచ్చి, ఫుడ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనలో ఉంచారు. అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వంటకాల రుచిని ఆస్వాదించి, విద్యార్థులను అభినందించారు. లక్నోకు చెందిన దేవి సంస్థాన్ ప్రతినిధులు ప్రవీణ్ యాదవ్, అతర్ సలీమ్ ఫెస్టివల్‌లో పాల్గొని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నిషత్ ఫాతిమా, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీజీవోఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా రవీందర్

పెద్దపల్లి, డిసెంబర్21: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పెద్దపల్లి జిల్లా టీజీవో సంఘం అధ్యక్షుడు తూము రవీందర్ ఎన్నికయ్యారు. శనివారం హైదారబాద్‌లో టీజీవో సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కొత్త రాష్ట్ర కమిటీలో రవీందర్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక కావడంపై స్థానిక టీజీవో నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## వైద్య విద్యార్థుల కుటుంబ దత్తత

కమాన్‌పూర్, డిసెంబర్ 21: రామగుండంలోని సిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందుసింగ్ ఆదేశాల మేరకు 150మంది వైద్య విద్యార్థులు శనివారం పేరపల్లి గ్రామంలో కుటుంబ దత్తత కార్యక్రమం నిర్వహించారు. ప్రతి వైద్య విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకొని, మూడేండ్ల పాటు ఆ కుటుంబాలకు వైద్య సేవలు, ఆరోగ్యపరమైన సలహాలు అందించనున్నారు. వైద్య విద్యార్థులు ఇంటింటికి వెళ్లి వివరాలు నమోదు చేసుకున్నారు. ఇక్కడ హెచ్‌వోడీ శ్రీదేవి, కావ్యరాసన్, పర్యవేక్షకులు ప్రేమలత, నాగరాజు ఉన్నారు.

## రేపు కూరగాయల మార్కెట్ బంద్

పెద్దపల్లి టౌన్, డిసెంబర్21: పెద్దపల్లి కూరగాయల మార్కెట్ హోల్‌సెల్ వ్యాపారి ఖాలీక్‌బాయి శనివారం మృతిచెందినట్లు హోల్‌సెల్ సంఘం అధ్యక్షుడు తోఫీక్, ఉపాధ్యక్షుడు సర్వర్‌బాయ్, రిటేల్ వ్యాపార సంఘం అధ్యక్షుడు షకీల్, ఉపాధ్యక్షుడు రవీందర్ ఒక ప్రకనటలో పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపంగా సోమవారం కూరగాయల మార్కెట్ బంద్ చేస్తున్నామని తెలిపారు.

## అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

ధర్మారం, డిసెంబర్ 21: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం అమిత్‌షాకు వ్యతిరేకంగా నినదించారు. ఇక్కడ దళిత, బహుజన నేతలు మాజీ ఎంపీటీసీ కాంపల్లి చంద్రశేఖర్